తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, నవంబర్ 7, 2025 | సంపుటి-1 సంచిక-325 పేజీలు- 11
The Largest Readers Local Digital Daily




సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్
సిరి ఎఫెక్ట్

# లాక్కెళ్లిన మీటర్ మళ్లీ బిగించారు

- సిరి కథనానికి స్పందించిన డీఈ గర్మంత్ రాజ్
- ఏఈ అక్రమాలపై విజిలెన్స్ విచారణకు ఎస్ఈ ఆదేశం
- అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు : డీఈ



నిరుపేద ఇంటికి విద్యుత్ మీటర్ తిరిగి వచ్చింది..తూప్రాన్ విద్యుత్ శాఖ అధికారుల అత్యుత్సాహం, నిర్లక్ష్యం వల్ల తొలగించిన మీటర్‌ను తిరిగి బిగించారు. ఈనెల 4వ తేదీన నిరుపేద గూడుకు విద్యుత్ షాక్ అనే శీర్షికన సిరి దినపత్రికలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. తూప్రాన్ పట్టణంలోని డబుల్ బెడ్రూమ్ ప్రాంతంలో తన సొంత జాగాలో ఏర్వ అశోక్ కుమార్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతుండగా విద్యుత్ మీటర్‌కు దరఖాస్తు పెట్టుకున్నాడు. దీంతో మీటరు మంజూరై విద్యుత్ సరఫరా చేశారు. నాలుగు నెలల తర్వాత ఏఈ వేంకటేశ్వర్ రావు విద్యుత్ స్తంభం, వైర్ల కోసం అంచనాలు వేస్తూ రూ.46,600 చెల్లించాలని డిమాండ్ చేస్తూ మీటర్‌ను తొలగించి పట్టుకెళ్ళారు. ఈ విషయంలో బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయాన్ని సిరి పత్రిక వెలుగులోకి తేవడంతో తూప్రాన్ ట్రాన్స్‌కో డీఈ గర్మంత్ రాజ్ తీవ్రంగా స్పందించి ఏడీ శ్రీనివాస్‌ను విచారణకు పంపించారు. విచారణ చేపట్టిన ఏడీ బాధితునికి తిరిగి మీటరు బిగించేలా చర్యలు తీసుకున్నారు.

- తూప్రాన్, న(సిరిన్యూస్)

వివరాలు 3లో




## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో
# నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యం
- పనులు మొదలు పెట్టని వారికి వారం గడువు..
- హౌసింగ్ కార్యదర్శి వి.పి గౌతమ్

4

# చీమలకు భయపడి వివాహిత ఆత్మహత్య

- మైర్మేకొఫోబియా ముదరడంతో మనస్థాపంతో బలవన్మరణం
- ఈ చీమలతో బ్రతకడం నా వల్ల కాదు అంటూ సూసైడ్ లెటర్
- అమీన్‌పూర్‌లో ఘటన

5



# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

- పెరుగుతున్న ఆన్‌లైన్ మోసాలు
- అప్రమత్తతే నేరాల నియంత్రణకు మార్గం
- ఈజీ మనీకి అలవాటు పడి నష్టపోతున్న వైనం
- ఉద్యోగాల పేరుతో మెసేజీలు.. నమ్మితే అంతే సంగతి..
- వాట్సాప్‌లో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

7



# అవినీతిని పై ఉక్కుపాదం

- అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- కర్మ ఎవరిని వదిలిపెట్టదు
- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ఉద్యోగులు
- ప్రజల పట్ల జాలి, కరుణ వృత్తి పట్ల నిబద్ధత ఉండాలి
- ఉద్యోగులందరూ నీతి నియమాలను అనుసరించాలి
- వివిధ శాఖల్లో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యం
- పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

5



సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్
సిరి ఎఫెక్ట్
సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్

## భూవివాదాలతోనే మెదక్ లో తుపాకీ
# కలకలం

- ఫేక్ తుపాకీ అని పోలీసుల నిర్ధారణ, స్వాధీనం
- కోర్టు స్టే తో పంట కోసేందుకు వెళ్తే బెదిరించారంటున్నా బాధితుడు
- కొంత కాలంగా సదరు భూమిపై తగాదాలు

5



# కొల్లూరులో డబల్ బెడ్ రూమ్ సముదాయంలో కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం

- బీజేపీ మైనార్టీలకు వ్యతిరేకంగా పనిచేస్తుంది
- కేంద్రంలో బిజెపిని ఓడించగలిగేది కాంగ్రెస్ మాత్రమే
- జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలిపించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపు

**అమీన్ పూర్, నవంబర్ 6, (సిరిన్యూస్) :**తెల్లాపూర్ మునిసిపల్ పరిధిలోని కొల్లూరు డబుల్ బెడ్ రూం సముదాయంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం గురువారం ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్ నియోజకవర్గ ఓటర్లతో జరిగిన సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి



చేశారు. ఈ సందర్భంగ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "కేంద్రంలో బీజేపీని ఓడించగలిగేది కాంగ్రెస్ మాత్రమే. బీజేపీ మైనార్టీలకు వ్యతిరేకంగ వ్యవహరిస్తోందని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం సామాజిక న్యాయం, అన్ని కులాలు, మతాలు సమానమే, బీజేపీ రాజకీయ లాభం కోసం ముస్లిం మైనారిటీలను విస్మరిస్తోంది. ఢిల్లీలో రాహుల్ గాంధీ బీజేపీకి ఎదురుగా పోరాడుతున్నారు, అని తెలిపారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయడం వృథ. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఢిల్లీలో మీ సమస్యలపై మేము పోరాడుతాం. కొల్లూరు ఫేజ్-2లోని ప్రతి సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుంది. రాష్ట్రంలో ఇప్పటికే 14,230 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా, జూబ్లిహిల్స్ నియోజకవర్గంలోనే 67 వేల మందికి రేషన్ కార్డులు జారీ చేశాం. కొల్లూరు ఫేజ్-2లో వారం రోజుల్లో 10 కొత్త రేషన్ షాపులు మంజూరు చేశాం," అని వివరించారు. "రూ. 2 కోట్ల 40 లక్షల వాటర్ బిల్లులను ప్రభుత్వమే భరిస్తుంది. దేశంలోని 29 రాష్ట్రాల్లో సన్నబియ్యం పంపిణీ చేసే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని. జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి, బీసీ బిడ్డ నవీన్ యాదవ్‌కు ఓటు వేసి గెలిపించండి. మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది," అని అన్నారు. తదనంతరం మాజీ కౌన్సిలర్ కొల్లూరి భరత్ మాట్లాడుతూ దేశానికి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తలపెట్టిన రోటీ కపడా మఖాన్, అనే నినాదం వలన ఈరోజు ఇక్కడ అందరికీ డబల్ బెడ్ రూమ్ ఇంటి వసతి కలిగిందని, గత ప్రభుత్వం కేవలం ఇల్లు కట్టించి ఎలాంటి వసతులు ఇవ్వలేదని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఇక్కడ అభివృద్ధికి నోచుకుందని, రాబోవు రోజుల్లో మనకు ఈ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వలనే అన్ని రకాల వసతులు ఏర్పాట్లు భావించబడతాయని తెలిపారు ఈ సమ్మేళనంలో మునిసిపల్ పరిధిలోని స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన అవసరం

- పెరుగుతున్న ఆన్ లైన్ మోసాలు
- అప్రమత్తతే నేరాల నియంత్రణకు మార్గం
- ఈజీ మనీకి అలవాటు పడి నష్టపోతున్న వైనం
- ఉద్యోగాల పేరుతో మెసేజీలు.. నమ్మితే అంతే సంగతి..
- వాట్సాప్ లో వచ్చే లింకులను ఓపెన్ చేయొద్దు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 6 (సిరి న్యూస్):** సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శికాగోయల్ ఆదేశాలనుసారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సైబర్ జాగ్రుకత దివాస్ పేరుతో వివిధ రకాల ఆన్లైన్ మోసాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్.వేణుగోపాల్ రెడ్డి, ఆధ్వర్యంలో భారత్ డైనమిక్ గ్రౌండ్ వాకర్ కు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఇస్మాయిల్ ఖాన్ పేట విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డిఎస్పీ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. సైబర్ నేరాలు అనేవి ఈ రోజుల్లో ప్రతి ఒక్కరు ఎదురుకుంటున్న సమస్య అని, సైబర్ నేరాల నుండి బయటపడాలంటే అవగాహన ముఖ్యం అన్నారు.ఈజీ మనికి అలవాటు పడి, అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్లు పన్నిన వలలో పడవద్దని, ఈజీ మని అంటే మోసం అని గుర్తించాలని అన్నారు. సైబర్ నేరాలకు గురిఅవుతున్న వారిలో విధ్యావంతులే అధికం అని, మల్టీ లెవెల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, డిజిటల్ అరెస్ట్ వంటి ఆన్లైన్ మోసాల పట్ల అవగాహ కలిగి ఉండాలని, మొదట డబ్బులు వస్తున్నట్లు ఆశ చూపించి, ఆతర్వాత ఆన్లైన్ మోసాలకు పాల్పడతారని గుర్తించాలన్నారు. అమాయక ప్రజల బలహీనతే, సైబర్ నేరాగాళ్ల బలంగా వివిధ రకాల సైబర్ మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో టెక్నాలజీని వాడుకొని మరిన్ని సైబర్ మోసాలు చేయడానికి అవకాశం ఉందని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉన్నప్పుడే సైబర్ నేరాల నుండి బయటపడవచ్చని అన్నారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఎవ్వరూ బయపడాల్సిన అవ్వయం లేదని, అసలు డిజిటల్ అరెస్ట్ ఉండదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచిత్తులతో పరిచయాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్, ఈపికే ఫిల్స్ ఓపెన్ చేసి మోసపోవద్దని అన్నారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయినట్లైతే వెంటనే (గోల్డెన్ అవర్),48 గంటలలోపు 1930 కు కాల్ చేసి గాని, యన్.సి.ఆర్.బి. (https://www.cybercrime.gov.in) పోర్టల్ నందు కాంప్లయింట్ నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ రవి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డి4సి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద గూడుకు

# విద్యుత్ షాక్!

మీటరు ఇచ్చారు.. తిరిగి లాక్కెళ్లారు

- అయిన వారికి అందలం... కానివారిపై కాఠిన్యం
- అర్ధాంతరంగా ఆగిన నిర్మాణం
- నాలుగు నెలలు గడిచాక అధికారుల అత్యుత్సాహం
- ఏఈ సొంత కారుకు ప్రభ
- ఉచితం పేదలకా.

విద్యుత్ అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాటగా సాగుతోంది... ఇటీవలిగా అక్రమాస్తులు కలిగి ఉండడమే కాకుండా ఏసీబీ అధికారులకు పట్టుబడుతూ విద్యుత్ పరువును బజారున పడేస్తున్నారు. నిరుపేదలకు ఒక న్యాయం, ... వారికి మరో న్యాయం చేసేలా తూప్రాన్ ... వర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు ... బంధించి విద్యుత్ స్తంభాలను ... యోగించాల్సి ఉండగా ... డి ఉన్నవారి సేవలో తరిస్తు ... సం మంజూరు చేసిన ... లు వెలగాలంటే ... ముట్టజెప్పాల్సిన ... ధించిన డీడీ కట్టి ... రి నుండి డబ్బులు ... త్ స్తంభాలకు, ... ది రూపాయలు



# లాక్కెళ్లిన మీటర్ మళ్లీ బిగించారు

## సిరి కథనానికి స్పందించిన డీఈ గర్మంత్ రాజ్
## ఏఈ అక్రమాలపై విజిలెన్స్ విచారణకు ఎస్ఈ ఆదేశం
## అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు : డీఈ

**తూప్రాన్, నవంబర్ 6 (సిరిన్యూస్):** నిరుపేద ఇంటికి విద్యుత్ మీటర్ తిరిగి వచ్చింది..తూప్రాన్ విద్యుత్ శాఖ అధికారుల అత్యుత్సాహం, నిర్లక్ష్యం వల్ల తొలగించిన మీటర్‌ను తిరిగి బిగించారు. ఈనెల 4వ తేదీన నిరుపేద గూడుకు విద్యుత్ షాక్ అనే శీర్షికన సిరి దినపత్రికలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. తూప్రాన్ పట్టణంలోని డబుల్ బెడ్రూమ్ ప్రాంతంలో తన సొంత జాగాలో ఏర్వ అశోక్ కుమార్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపడుతుండగా విద్యుత్ మీటర్‌కు దరఖాస్తు పెట్టుకున్నాడు. దీంతో మీటరు మంజూరై విద్యుత్ సరఫరా చేశారు. నాలుగు నెలల తర్వాత ఏఈ వేంకటేశ్వర్ రావు విద్యుత్ స్తంభం, వైర్ల కోసం అంచనాలు వేస్తూ రూ.46,600 చెల్లించాలని డిమాండ్ చేస్తూ మీటర్‌ను తొలగించి పట్టుకెళ్ళారు. ఈ విషయంలో బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఇదే విషయాన్ని సిరి పత్రిక వెలుగులోకి తేవడంతో తూప్రాన్ ట్రాన్స్‌కో డీఈ గర్మంత్ రాజ్ తీవ్రంగా స్పందించి ఏడీ శ్రీనివాస్‌ను విచారణకు పంపించారు. విచారణ చేపట్టిన ఏడీ బాధితునికి తిరిగి మీటరు బిగించేలా చర్యలు తీసుకున్నారు.






### విజిలెన్స్ విచారణకు ఆదేశం... గర్మంత్ రాజ్, డీఈ, తూప్రాన్

తూప్రాన్ ఏఈ వేంకటేశ్వర్ రావుపై వచ్చిన అవినీతి ఆరోపణలపై సిరి దినపత్రిక వరుస కథనాలు ప్రచురించడంతో విద్యుత్ అధికారుల్లో చలనం కలిగింది. దీంతో ఏఈ వేంకటేశ్వర్లుపై ఉన్నతాధికా రులకు ఫిర్యాదు చేయడంతో అతనిపై విజిలెన్స్ అధికారుల విచారణ చేపట్టాలని జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈ ఆదేశించినట్లు తూప్రాన్ డీఈ గర్మంత్ రాజ్ తెలిపారు. ఈ మేరకు మెదక్ డీఈ పి.శ్రీనివాస్‌రెడ్డిని విచారణ అధికారిగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజుల్లో సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. అంతేగాకుండా తూప్రాన్ పట్టణంలోని ఏబీ కాలనీలో ప్రభుత్వ విద్యుత్ స్తంభాలను వినియోగించి ఓ వ్యక్తికి లబ్ది చేకూర్చిన విషయంలో సైతం విచారణ చేయించినట్లు తెలిపారు.

### సిరి పత్రికకు కృతజ్ఞతలు...

విద్యుత్ అధికారుల అక్రమాల వల్ల తన ఇంటి విద్యుత్ మీటర్‌ను బలవంతంగా తీసుకెళ్ళిన నేపథ్యంలో సిరి పత్రిక వాస్తవాలను వెలుగులోకి తెచ్చిందని బాధితుడు ఏర్వ అశోక్‌కుమార్ తెలిపారు. న్యాయంగా తాను విద్యుత్ మీటర్‌ను పొందానని, తనను ఏఈ వేంకటేశ్వర్లు వేధింపులకు గురి చేయడంతో తన ఇంటి నిర్మాణం నిలిచిపోయిందన్నారు. సిరి పత్రిక కథనాలతో తిరిగి తన మీటర్ తనకు దక్కిందని ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.





CONFIDENTIAL
SOUTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LTD.

Office of the
The Superintending Engineer,
Operation Circle, TGSPDCL,
Medak.

Memo.No.SE/OP/MDK/DE(T)/Adm/JAO/F No. D.No819/25, Dated06-11-2025.

Sub:- Estt.-TGSPDCL- Operation Circle/Medak -E.S-Operation Division/Toopran Sri.M. Venkateshwar Rao,AAE/OP/Toopran EmP ID No.(1072167) Allegation of Gross negligence of duties - News paper clipping(Corruption reigns in the power sector)- Appointment of Enquiry Officer -Orders - Issued.

Ref: Siri daily Paper Clipping published on Dt:06.11.2025.

*****

Under regulation 10 (2)(a) of APSEB Employees Discipline and Appeal Regulations as adopted by APTRANSCO /APCPDCL (now TSSPDCL), Sri. **P.Srinivas Reddy, DE/DPE /Medak** Circle is appointed as Enquiry Officer to conduct a detailed enquiry on News paper clipping (Corruption reigns in the power sector) Sri M. Venkateshwarlu AEE/OP/Toopran who is to be involved in corruption activities.

The Enquiry Officer is vested with full powers and shall frame appropriate and specific charges with reference the material made available on record and conduct a detailed enquiry.

The Enquiry Officer is directed to submit the detail enquiry report the with in 3days to this office for taking necessary action.

Encl:
Paper clipping

Superintending Engineer,
Operation Circle, TGSPDCL,
Medak.

To:
Sri.P.Srinivas Reddy, (1042167),DE/ DPE /Medak Circle.

Copy submitted to:
The Chief Engineer/HRD& Trg/TGSPDCL/Mint compound/Corporate Office/Hyderabad.
The Chief Engineer/Operation /TGSPDCL/Rural Zone/Nampally/ Hyderabad.
Stock file.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- **హౌసింగ్ కార్యదర్శి వి.పి గౌతమ్**




**మెదక్ ప్రతినిధి /నర్సాపూర్ :** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హౌసింగ్ కార్యదర్శి వి.పి గౌతమ్ హెచ్చరించారు. గురువారం మెదక్ జిల్లా లోని నర్సాపూర్ నియోజకవర్గంలో నీ పెద్ద చింతకుంట , కూల్చారం మండలంలోని రాంపూర్, కౌడిపల్లి మండలంలోని ధర్మసాగర్, మెదక్ మండలంలోని మాచవరం గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల తీరు పై ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ కార్యదర్శులతో కలెక్టరేట్లోని ప్రజావాణి హాల్లో సమీక్షించారు.ఈ సందర్భం గా హౌసింగ్ కార్యదర్శి వి,పి గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన మార్కౌట్ పనులు వంద శాతం పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్లు కట్టివ్వాలనే లక్ష్యంతో అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ప్రతి అర్హత గల కుటుంబం త్వరితగతిన తమ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఇంకా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టని వారికి వారం రోజులు గడివిచ్చారు. వారం రోజుల తర్వాత కూడా ఇందిరమ్మ నిర్మాణం మొదలు పెట్టని యెడల లబ్ధిదారుల స్థానంలో వేరే లబ్ధిదారులకు కేటాయించే విధంగా చూడాలన్నారు. ఎంపిడిఓ లుతమ తమ మండలాల్లో పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని ఆన్నారు. ఇంజనీరింగ్ అధికారులు, గృహనిర్మాణ శాఖ,మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. మార్కౌట్ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా, మార్కౌట్ పూర్తి చేసిన గ్రామాల వివరాలు ప్రతిరోజూ అప్‌డేట్ చేయాలని, వంద శాతం లక్ష్యాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేలా ప్రత్యేక మానిటరింగ్ బృందాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదలకు సొంత గృహం కల స్వప్నం సాకారం అవుతుందని ఈ సందర్భంగా తెలిపారు. లబ్దిదారులు ఇళ్ల నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళా సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇళ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని, మహిళా సంఘాల ద్వారా ఆర్థిక సాయం అందించడం వల్ల గ్రామీణ మహిళల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందన్నారు . జీపీ, వార్డుల వారీగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో లక్ష్యాలు అధిగమించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరా అత్యంత వేగంగా లబ్ధిదారుల అకౌంట్లో జమ అవుతుందని చెప్పారు.సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని, దీనిలో భాగంగా లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ. 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేస్తున్నదని తెలిపారు. లబ్ధిదారులు అందరూ ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని, త్వరితగతిన తమ సొంత ఇంటి కలను పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు లకు అధికారులు అందుబాటులో ఉండి నిర్మాణాలు పూర్తి చేసుకునేలా సహకరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, హౌసింగ్ పిడి మాణిక్యం, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, ఎంపీడీవోలు పాల్గొన్నారు .








# ఆరోగ్య సేవల బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి

- **17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీబ్రీఫింగ్ సమావేశం**
- **కలెక్టర్ పి.ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 6 (సిరి న్యూస్) :** జిల్లాలో ఆరోగ్య సదుపాయాల నాణ్యత పెంపునకు అధికారులు, వైద్య సిబ్బంది మరింత శ్రద్ధ తీసుకొని పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు. గురువారం సంగారెడ్డి కలెకరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 17వ కామన్ రివ్యూ మిషన్ బృందం డీబ్రీఫింగ్ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమీక్షలో జిల్లాలోని ప్రాంతీయ ఆస్పత్రి, మాతా, శిశు సంరక్షణ కేంద్రాలను సందర్శించి మానవ వనరులు, ల్యాబ్ సదుపాయాలు, ఫార్మసీ, డైట్, ఆసుపత్రిలో వస్తున్న ఇన్, అవుట్ పేషంట్ల పరిమాణం, పారిశుద్ధ్యం, సేవలపై సమగ్ర సమీక్ష జరిపింది. భారత ప్రభుత్వ ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 3 నుండి 5 వరకు ఈ సంగారెడ్డి జిల్లాలో బృందం పర్యటించింది. పర్యటనలో ప్రభుత్వం నిర్వహిస్తున్న పలు ఆరోగ్య సంస్థల్లో అందిస్తున్న సేవలు, మానవ వనరులు, ఔషధాల లభ్యత, మాతృ-శిశు ఆరోగ్య సేవల అమలు, ఆయుష్మాన్ భారత్ వెల్‌నెస్ సెంటర్ల ప్రగతి తదితర అంశాలను పరిశీలించారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వాసుపత్రి, పటాన్‌చెరు ఏరియా హాస్పిటల్, నారాయణఖేడ్ ఏరియా హాస్పిటల్, సదాశివ్ పేట సిహెచ్‌సి, ఆత్మకూరు, కంగ్టి, ఆర్‌సీ పురం ప్రాథమిక కేంద్రాలు, మార్క్స్ నగర్ యు -పి హెచ్ సి , ఇందిరానగర్ బస్తీ దవాఖాన, ఆయుష్ డిస్పెన్సరీలను సందర్శించి వివరాలు సేకరించారు. సిఆర్ఎం బృందానికి టీమ్ లీడర్‌గా ప్రాంతీయ డైరెక్టర్, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ, తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ డాక్టర్ అనురాధ మేడోజు వ్యవహరించారు. సభ్యులుగా డాక్టర్ సంతోష్ నాయక్ - పిపిపి కన్సల్టెంట్, ఎస్ హెచ్ ఆర్ సి డాక్టర్ రంజన్ దాస్ - ఆయుష్ ప్రతినిధి, ఎం ఐ ఐ ఎం హెచ్ హైదరాబాద్ డాక్టర్ కవిత చౌదరి - సీనియర్ కన్సల్టెంట్, ఎం యు హెచ్ ఎం, ఎం ఓ హెచ్ ఎఫ్ డబ్ల్యు అరుణ్ శర్మ - ఫైనాన్స్ కన్సల్టెంట్, పో ఎం-అభిహిం ఆర్టి నరేడా - కన్సల్టెంట్, ఐ డి ఎస్ పి, ఎం సి డి సి డాక్టర్ పర్వీన్ సుల్తానా - సీనియర్ మెడికల్ ఆఫీసర్ హైదరాబాద్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా కామన్ రివ్యూ మిషన్ బృందం సమర్పించిన సూచనలను జిల్లాలో అమలుపచ్చి వైద్య ఆరోగ్య సేవలను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి నాగ నిర్మల , జి జి హెచ్ సూపరెంటెండెంట్ మురళీకృష్ణ , డిసిహెచ్ఓ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కొంచపోచమ్మ సాగర్ జలాశయం నుంచి నీటి విడుదల ఆపేయాలి..

**సిద్దిపేట 06 నవంబర్ సిరి న్యూస్ :** కొండపోచమ్మ సాగర్ జలాశయం నుండి జగదేవ్ పూర్ మండలం, భువనగిరి ప్రాంతాలకూ విడుదల చేసే డెలివరీ కెనాల్ నీటి విడుదల ఆపివేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. డెలివరీ కెనాల్ గేట్ లలో సాంకేతిక లోపం తలెత్తడం వల్ల గేట్లు మూసివేత జరగడం లేదనీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపగానే జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం రాత్రి డెలివరీ కెనాల్ పరిశీలించి ఇరిగేషన్ డిఈ, ఏఈ లు ప్రయత్నించిన మూతపడకపోగా ఈ సమస్యను జిల్లా ఇంచార్జీ మంత్రివర్యులకు సమాచారం అందించగానే గురువారం జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర నీటి పారుదల అధికారులు బృందం కొండపోచమ్మ సాగర్ జలాశయ డెలివరీ కెనాల్ ను పరిశీలించి మూసివేయడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేసి సాంకేతిక లోపం గల కారణాలను గుర్తించి తక్కువ సమయంలో మూత పడేలా చర్యలు తీసుకోవాలని నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గేట్లు తెరవడానికి మరియు మూయడానికి భవిష్యత్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. అనంతరం కొండ పోచమ్మ సాగర్ కట్ట వెంబడి గల ముంపు ప్రాంతాన్ని పరిశీలించి పరిష్కారానికై ప్రణాళిక సిద్ధం చెయ్యాలని నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చంద్రకళ, ఇరిగేషన్ శాఖ అధికారులు ఎస్ఈ లక్ష్మణ్, సిఈ శివ ధర్మ తేజ, ఈఎన్ సి జెనరల్ హమ్జత్ ఉస్సెన్, ఈఈ శ్రీనివాస్, డిఈ, ఏఈ, తహసిల్దార్లు ఉన్నారు.



# భూ వివాదాలతోనే మెదక్ లో తుపాకీ కలకలం







- ఫెక్ తుపాకీ అని పోలీసుల నిర్ధారణ, స్వాధీనం
- కోర్టు స్టే తో పంట కోసేందుకు వెళ్తే బెదిరించారంటున్నా బాధితుడు
- కొంత కాలంగా సదరు భూమిపై తగాదాలు

**మెదక్ (ప్రతినిధి, సిరి న్యూస్) :**మెదక్ లో తుపాకీ కలకలం సృష్టించింది.గత కొంత కాలంగా ఇద్దరి మధ్య భూ వివాదం సాగుతుండగా ఓ వ్యక్తి కోర్టుకు వెళ్లి స్టే ఆర్డర్ తో వరి పంట కొసేందుకు వెళ్ళగా అదే ప్రాంతంలో గన్ తో ఉన్న మరో వ్యక్తి ఉండడంతో సదరు వ్యక్తి అనుమానంతో తనిఖీ చేస్తే గన్ లభ్యమైంది.దింతో వెంటనే ఆ వ్యక్తి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీస్ వచ్చి గన్ స్వాధీనం చేసుకుని పరిశిస్తే డమ్మీ గన్ గా నిర్ధారించారు.. కానీ వివాదం ఉన్న భూమి వద్ద గన్ తో రావడం పట్ల తనను హత్య చేసేందుకు కుట్ర చేశారాని బాధితుడు ఎల్లం అనుమానం వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ కు చెందిన ఎల్లం కు హైదరాబాద్ కు చెందిన ఓ వ్యక్తి మధ్య గత కొంతకాలంగా భూ తాగాదాలు ఉన్నాయి.ఇరువురు కోర్టును ఆశ్రయించారు. కొన్నాళ్లుగా సాగుతున్న ఈ వివాదంలో ఇరువురి మధ్య పలు మార్లు గొడవలు సైతం జరిగాయి. భూమిలో వరి పంట వేయడం తో పంట కోసేందుకు ఎల్లం కోర్టు నుంచి స్టే ఆర్డర్ నవంబర్ 1 న తీసుకువచ్చాడు. ఆర్డర్ మేరకు యంత్రాలతో పాటు వరి పంట కోయడానికి భూమి వద్దకు వెళ్లిన ఎల్లం ను కొంత మంది అడ్డుకున్నారు. ఇద్దరి మధ్య జరిగిన గొడవలో చంపుతానని బెదిరించినట్టు ఎల్లం తెలిపాడు. ఇద్దరి మధ్య గొడవ సాగుతున్న తరుణంలో అక్కడే ఉన్న ఒకరి వద్ద ఓ తుపాకీని ఎల్లం గుర్తించారు. దీనితో ఆందోళన చెందిన ఎల్లం అతని వద్ద ఉన్న తుపాకీ లాగేసుకుని వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న హవేలీ ఘనపూర్ పోలీసులు అక్కడే ఉన్న గన్ తీసుకొని పరిశీలించగా డమ్మీ తుపాకీ గా గుర్తించారు. వివాదాస్పద భూమి వద్ద డమ్మీ గన్ పెట్టుకొని ఎందుకు ఉన్నాడన్న అనుమానం వ్యక్తం అవుతుంది. కోర్టు స్టే ఆర్డర్ తో వచ్చిన ఎల్లం ను బెదిరించేందుకు డమ్మీ తుపాకీ తీసుకు వచ్చి బెదిరించాడని బాధితులు ఆందోళనకు గురవుతున్నారు.పోలీసులు ఫెక్ తుపాకీని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకొని వెళ్ళారు. ఈ విషయం పై మెదక్ రూరల్ సిఐ జార్జ్ ను వివరణ కోరగా ఘటన స్థలంలో లభ్యమైన గన్ డమ్మీ గన్ లభ్యమైందని, అక్కడ భూ వివాదం సాగుతుందని, ఎందుకు తీసుకు వచ్చాడు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



## చీమలకు భయపడి వివాహిత ఆత్మహత్య

**అమీన్ పూర్, నవంబర్ 6, (సిరిన్యూస్) :**చీమల ఫోబియాతో వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతి చెందిన సంఘటన అమీన్ పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని నవ్య హోమ్స్ నందు మంచిర్యాలకు చెందిన చిందం శ్రీకాంత్(35)కు ధ్యావనపెల్లి మనీషా (28)తో మూడు సంవత్సరాల క్రితం వివాహం జరిగి వారికి అన్విక (2) అనే పాప కలదు, వీరి కుటుంబం ఉద్యోగ రీత్యా రెండు సంవత్సరాల క్రితం అమీన్పూర్ కు వచ్చి నవ్య హోమ్స్ నందు నివాసం ఉంటున్నారు, అయితే మనిషాకి చిన్నప్పుడు నుండి చీమలు అంటే భయం, చీమలకు భయపడి (మైర్మేకొఫోబియా) అనే వ్యాధితో గత కొంతకాలంగ బాధపడుతుంది. అయితే కుటుంబ సభ్యులు ఆమెను ఆస్పత్రిలో చూపించారు. ఈ క్రమంలో నాలుగో తేదీ సాయంత్రం భర్త శ్రీకాంత్ డ్యూటికి వెళ్లి ఇంటికి వచ్చేసరికి ఇంటి తలుపు లోపల నుండి గడియ పెట్టి ఉండడంతో. స్థానికుల సహకారంతో డోరును పగలగొట్టి లోనికి వెళ్లి చూడగా మనిషా చీరతో వేసుకుని కనిపించింది. అదే రూమ్ లో ఒక పేపర్ లో "అయామ్ సారీ, ఈ చీమలతో బ్రతకడం నావల్ల కావట్లేదు.. కూతురు అన్వి(4) జాగ్రత్త " తిరుపతి, అన్నవరం, ఆలయాల్లో 1116 రూపాయలు మరియు ఎల్లమ్మ దేవికి వడిబియ్యం మర్చిపోకు అని సూసైడ్ లెటర్ రాసిపెట్టి ఉంది. సమాచారం తెలుసుకున్న పోలీసులు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం కోసం పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్న అమీన్ పూర్ పోలీసులు.

# అవినీతిని పై ఉక్కుపాదం

- అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి
- కర్మ ఎవరిని వదిలిపెట్టదు
- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులు ఉద్యోగులు
- ప్రజల పట్ల జాలి, కరుణ వృత్తి పట్ల నిబద్దత ఉండాలి
- ఉద్యోగులందరూ నీతి నియమాలను అనుసరించాలి
- వివిధ శాఖల్లో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యం
- పారదర్శక పాలనే లక్ష్యంగా ముందుకు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రతినిది:సిరి న్యూస్ :** జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సిరి డిజిటల్ పత్రికలో వస్తున్న కథనాలకు స్పందించారు. విద్యుత్ శాఖ లో డిఈ ఏసీబి పట్టుబడటంతో "విద్యుత్ శాఖలో అవినీతి జలగలు" అనే ప్రత్యేక కథనాన్ని ప్రచురించాం. అనంతరం జిల్లాలో ఆయా శాఖల్లో జరుగుతున్న అవినీతిపై "కరెప్షన్ కింగ్ లపై డేగకన్ను"అనే మరో కథనంతో పాటు తూప్రాన్ లో ట్రాన్స్ కో ఏఈ చేస్తున్న అక్రమాలపై "విద్యుత్ శాఖలో అవినీతి రాజ్యం"అనే వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. సిరి కథనాలపై స్పందించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం జిల్లాలోని అన్ని శాఖల అధికారులతో అవినీతి నిర్మూలనకై సమీక్ష నిర్వహించి వారిచే ప్రతిజ్ఞ కూడా చేయించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. అవినీతిని అంతమొందించి జిల్లాలో పారదర్శకత పాలనే లక్ష్యంగా ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు పిలుపునిచ్చారు.ఎవరైనా అధికారులు,లేదా వాళ్ల సిబ్బంది , అధికారులకు అవినీతి ఆలోచన ఉంటే విరమింప చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా అధికారులకు సూచించారు. ప్రజల పట్ల ఉద్యోగులు జాలి కరుణ కలిగి ఉండి వృత్తిపట్ల నిబద్ధతగా ఉండాలన్నారు. పేదలను పీడించే అవినీతీ ఉద్యోగుల భరతం పడతామన్నారు. ఉద్యోగులందరూ నీతి నియమాలు అలవర్చుకోవాలని సూచించారు. వీరి శాఖలో పేరుకు పోతున్న అవినీతిని కూకటి వేళ్లతో పెకలించడమే లక్ష్యంగా అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు ప్రభుత్వ ఉద్యోగులేనని తెలిపారు. అధికారులందరూ ఏకధాటిగా అవినీతిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రాష్ట్రంలో అవినీతి రహిత మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. అనంతరం అవినీతిపై ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో , జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఏ శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి భుజంగారావు, మెదక్ ఆర్డిఓ రమాదేవి ,అధికారులు, తదితరులు ఉన్నారు.



సిరి ఎఫెక్ట్..సిరి ఎఫెక్ట్
సిరి ఎఫెక్ట్



# జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్రాంచ్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 6 (సిరి న్యూస్) :** జిల్లా క్రైమ్ రికార్డ్స్ బ్రాంచ్ ను సందర్శించిన జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ కి డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి పుష్ప గుచ్చాన్ని అందజేశారు. అనంతరం డీసీఆర్బీ కార్యాలయాన్ని పర్యాయవేక్షిస్తూ రికార్డ్ లను తనిఖీ చేశారు. జిల్లాలో నమోదైన ప్రతికేసును ఎప్పటికప్పుడు రికార్డ్ లో అప్డేట్ చేస్తూ, ఇన్వెస్టిగేషన్ లో ఎస్.హెచ్.ఓ లకు తగిన సలహాలు సూచనలు అందించాలని అన్నారు. అవసరాన్ని బట్టి వివిధ కేసులల్లో అడ్వయిజరీ మెమో లను ఇస్తూ.. నాణ్యమైయన ఇన్వెస్టిగేషన్ చేసేవిధంగా చూడాలని అన్నారు. జిల్లాలో వివిధ స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందిచే విధంగా శిక్షణ తరగతులను నిర్వహించాలని, జిల్లా వ్యాప్తంగా ఏ ప్రాంతాలలో ఏ విధమైన నేరాలు జరుగుతున్నాయని, అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను హాట్ స్పాట్ లుగా, అధిక రోడ్డు ప్రమాదాలు జరుగురున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్ లుగా గుర్తించి, సంభందిత అధికారులకు తగిన సలహాలు సూచనలు అందించాలని సూచించడం జరిగింది. జిల్లాలో నేర చరిత్ర గల, హిస్టరీ షీటర్ లపై ప్రత్యేక నిఘా ఉంచేలా ప్రత్యేక సలహాలు సూచనలు అందించాలని, వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో క్రైమ్ నియంత్రణకు ఎస్ హెచ్ ఓ లకు తగు సలహాలు సూచనలు చేస్తూ నేరాల నియంత్రణలో డీసీఆర్బీ కీలక పాత్ర పోషించాలని అన్నారు. డీసీఆర్బీ రికార్డుల మెయింటనెన్స్, సిబ్బంది పని తీరు బాగుందని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డు ప్రకటిస్తూ డీసీఆర్బీ డిఎస్పి సురేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్ఐ లను, సిబ్బందిని ఎస్పి అభినందించారు. ఈ తనిఖీ లలో భాగంగా ఎస్పి వెంబడి అదనపు ఎస్పీ రఘునందన్ రావ్ ఉన్నారు.



# దశదిన కర్మలో పాల్గొన్న జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ మచ్చేందర్



**నారాయణఖేడ్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** మాజీ మంత్రి, సిద్దిపేట స్థానిక శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, హరీష్ రావు ని పరామర్శించిన జి.ఎం.ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నీరు పేదల ఆశ జ్యోతి గుబ్బప్ప మచ్చేందర్ వారితో పాటు నారాయణఖేడ్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం, మాజీ సర్పంచ్ ప్రభాకర్, కంగ్టి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గంగారం, నమ్లిమేట్, మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి, కృష్ణాపూర్, మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, అలికన్పల్లి, మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్ రెడ్డి, తుకారాం, శ్రీనివాస్,అభి తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రమాదం

**హత్నూర,నవంబర్ 06,(సిరి న్యూస్) :** దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో విషాదకర ఘటన చోటు చేసుకుంది. గజ్వేల్ డిపోకు చెందిన ఆర్టీసీ టి జి 36 జడ్ 0014 నెంబరు గల బస్సు మహిళా ప్రయాణికురాలి కాలు మీదుగా వెళ్లిన ఘటన గురువారం హత్నూర మండలం దౌల్తాబాద్ ఆర్టీసీ బస్టాండులో చోటుచేసుకుంది. వివరాలకు వెళితే సంగారెడ్డికి వెళ్లే ఉద్దేశ్యంతో బస్సు ఎక్కుతున్న మహిళా నల్ల సంతోష గ్రామం సికింద్లాపూర్ నివాసి బస్సు ముందుకు కదలడంతో కాలుజారి కింద పడింది. ఈ సమయంలో బస్సు వెనుక టైరు ఆమె కాలుపై నుంచి వెళ్లి తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే స్పందించిన స్థానికులు గాయపడిన మహిళను స్థానిక ఆసుపత్రి కి తరలించారు. స్థానికులు వివరిస్తూ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని,మహిళ బస్సు ఎక్కే సమయం లో డ్రైవర్ ఆపకుండా ముందుకు తీసుకెళ్లాడని తెలిపారు.

# జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్‌కి కనువిప్పు కలగాలి



**ఆందోల్, నవంబర్ 6 (సిరి న్యూస్) :** మన బతుకులకు భరోసానిచ్చిన కారు గుర్తుకు ఓటు వేయాలి. బీఆర్ఎస్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి కనువిప్పు కలగాలని జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక సందర్భంగా అందోల్ మాజీ ఎమ్మెల్యే ఆదేశానుసారంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను పురస్కరించుకొని గురువారం ఎర్రగడ్డ డివిజన్ మాగంటి సునీత గోపీనాథ్‌కు మద్దతుగా అందోల్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. అనంతరం డివిజన్ నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల బ్రతుకులకు భరోసానిచ్చిన పార్టీ బీఆర్ఎస్ అయితే, అబద్ధపు హామీలతో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలకు మొండి చెయ్యి చూపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాబట్టి నవంబర్

- **బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**

11న జరిగే ఎన్నికల్లో మన బతుకులకు భరోసానిచ్చిన బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతూ 3వ నెంబర్‌పై ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ , జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, బీర్ల శంకర్, దాసరి దుర్గేష్, కరుణాకర్, అరే సురేష్, బబ్లు సుల్తాన్ నగర్ వాడు ఇంచార్జ్ శివ, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగంలో మరో మైలురాయిని చేరుకున్న సంగని రాజు

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 6 (సిరి న్యూస్) :** ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్, ఓక్రీ ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ సంగని రాజు విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. అమెరికాలోని మేరిలాండ్ స్టేట్ యూనివర్శిటీ నుండి డాక్టరేట్ ఇన్ మాథమెటిక్స్ విజనరీ ఎద్యుకేషన్ లీడర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించాయి. విద్యా రంగంలో నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న రాజు కృషికి ఈ గౌరవం లభించింది. గణిత బోధనలో తన ప్రస్థానం ప్రారంభించి, విద్యార్థుల మేధస్సును మలచడంలో, సమగ్ర విద్యా విధానాన్ని ప్రోత్సహించడంలో ఆయన చూపిన కృషి అపారమైనది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపుల సందర్భంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాజు ను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజు , విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాదు. అది బాధ్యతగల, ధైర్యవంతమైన భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే ప్రక్రియ, అని తెలిపారు. మేరిలాండ్ స్టేట్ యూనివర్శిటీ డాక్టరేట్ విజనరీ ఎద్యుకేషన్ లీడర్ అవార్డు లభించడం ద్వారా ఆయన జీవిత లక్ష్యం



అయిన ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం అనే సంకల్పం మరింత బలపడిందని పేర్కొన్నారు.

# బాధితుల కుటుంబాలను పరామర్శించిన సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని జగన్నాథ్ పూర్ గ్రామానికి చెందిన నవీన్,రాజప్ప,కాశీనాథ్ గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా కర్ణాటక రాష్ట్రంలోని బీదర్ జిల్లా హల్లిఖేడ్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు జగన్నాథ్ పూర్ గ్రామవాసులు మరణించిన విషయం తెలుసుకొని గురువారం వారి స్వగ్రామానికి వెళ్లి మృతుల కుటుంబాలను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే బాధితుల కుటుంబాలతో మాట్లాడుతూ మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రభుత్వం తరఫున కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ పూర్ గ్రామవాసులు పెద్దలు, తదితర నాయకులు ఉన్నారు.

# నేడు వందేమాతరం సామూహిక గీతాలాపన

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 6 (సిరి న్యూస్) :** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ వందే మాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 7న (శుక్రవారం) సంగారెడ్డి కలెక్టరేట్ జిల్లా కార్యాలయుల ఆవరణలో ఉదయం 10 గంటలకు సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పి.ప్రావీణ్య జిల్లా కలెక్టర్, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఎయిడెడ్, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉదయం 10 గంటలకు వందేమాతర గేయాన్ని ఆలపించాలని సూచించారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగావందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం అనంతరం సంబంధిత ఫోటోలు, వివరాలను అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని అధికారులను ఆదేశించారు.

## కంది మండలంలో చెడిపోయిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 6 (సిరి న్యూస్) :** కంది మండలంలో చెడిపోయిన రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, గుంతలుగా మారిన రోడ్ల నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని ఆర్ అండ్ బి పిఏ టు ఈఈ శ్రీనివాస్ కు సిపిఎం కంది మండల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సిములు మాట్లాడుతూ..కంది మండల పరిధిలో అనేక గ్రామాలకు వెళ్లేటువంటి రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల మాయమై ప్రజలకు ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు.కంది నుండి చర్లగూడెం మరియు గణేష్ గడ్డ నుండి ఇస్మాల్ ఖాన్ పెట్, కంది మండల కేంద్రం తాసిల్దార్ కార్యాలయం ముందు రోడ్లు చెడిపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎన్ హెచ్ 65 నీ ఆనుకొని ఉన్న తహసీల్దార్ కార్యాలయం ముందు గుంతల రోడ్లు అధికారులకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణిస్తున్న ఈ రోడ్లు చిన్నపాటి వర్షానికి బురదమయంగా మారి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఈ రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అన్నారు. మండలంలో అనేక చోట్ల రోడ్లు చెడిపోయి ప్రజలకు అంతరాయం కలుగుతుందని.కొద్దిపాటి వర్షాలు కురిసిన గుంతల్లో నీరు చేరి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. సంబంధిత అధికారులు మండలంలో ఉన్న అన్ని రోడ్లను క్షుణ్ణంగా సర్వే నిర్వహించి చెడిపోయిన రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కంది మండల కన్వీనర్ ఎన్.శ్రీనివాస్, అశోక్, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్త రోడ్డు పాత పనితనం

- **కూలిపోయిన భీమ్లా తాండాకు వెళ్లే రోడ్డు కల్వర్టు**

**హత్నూర, నవంబర్ 06,(సిరి న్యూస్) :** హత్నూర మండలం పరిధిలోని దేవుని గుట్ట గ్రామ పంచాయతీ కి చిందిన భీమ్లా తాండాకు వెళ్లే రోడ్డు ఇటీవలే కొత్తగా నిర్మించబడింది. ఈ రోడ్డు సిరిపురం సమీపంలో జోగిపేట్-నర్సాపూర్ ప్రధాన మార్గం నుండి భీమ్లా తాండా వైపు వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు ను ఇటీవల నిర్మించిన అధికారులు నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో అది కూలిపోయింది. స్థానికుల సమాచారం ప్రకారం, కల్వర్టు నిర్మాణంలో ఉపయోగించిన సిమెంట్, స్టీల్ నాణ్యత లేనివి కావడంతో కొద్ది రోజుల్లోనే బీటలు పడి, వరి కోత సీజన్‌లో భారీగా వర్షం పడడంతో కల్వర్టు కింద మట్టి కొట్టుకుపోయి పూర్తిగా పడిపోయింది. ఈ ఘటనతో పంట పొలాలకు వెళ్లే రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాక్టర్లు, బైక్‌లు రాకపోకలు ఇబ్బంది గా పరిస్థితి నెలకొంది.



గ్రామస్థులు మాట్లాడుతూ, "కొత్తగా నిర్మించిన రోడ్డు, కల్వర్టు ఇంత త్వరగా కూలిపోవడం అంటే పనితనం ఎంత నాసిరకం స్థాయిలో జరిగిందో అర్థమవుతోంది" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు వివరిస్తూ సంబంధిత ఇంజినీరింగ్ విభాగం అధికారులు, గ్రామపంచాయతీ, మండల అధికారులు వెంటనే స్పందించి పునర్నిర్మాణ పనులు చేపట్టాలని, నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**రైతులు కోరినదేమిటంటే :**

కల్వర్టు వెంటనే పునర్నిర్మించాలి.

నాణ్యతా ప్రమాణాలతో పనులు చేయాలి.

బాధ్యులైన కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి.

ఈ ఘటన హత్నూర మండలంలో రోడ్ల నిర్మాణ నాణ్యతపై మళ్లీ ప్రశ్నలు లేవనెత్తింది.సంబంధిత అధికారిని ఏ ఈ నీఅడుగగా అది ఎప్పుడు నిర్మించారో మాకు తెలీదు అని వివరించారు.

## ఎన్ఆర్ఎల్ఎం నిధుల చెక్కులు అందజేత



**నారాయణఖేడ్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ మండల్ తుర్కాపల్లి, రథసుధ పొదుపు సంఘంలోని సభ్యురాలు కూర్మ సత్యమ్మ , అనంతసాగర్, సంతోష్‌భవాని పొదుపు సంఘం పట్లోళ్ల శశికళ కు ఎన్ ఆర్ ఎల్ ఎం నిధుల నుండి మహిళా స్వయం సహాయక సంఘం ఉపాధి కొరకు రెండు లక్షల రూపాయల చెక్కును లబ్దిదారులకు అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. వారితో పాటు సిడిసి మాజీ చైర్మెన్, నరసింహారెడ్డి తుర్కపల్లి మాజీ ఎంపీటీసీ దత్తు గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, జగదీష్,డాక్టర్,శివరెడ్డి,సాయి గౌండ, సాయిలు,సంతోష్, ఐకెపి అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనం నిర్మాణానికి నిధులు మంజూరు



**జహీరాబాద్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** జహీరాబాద్ న్యాల్కల్ మండలం మెటల్ కుంట గ్రామ పంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కార్యక్రమంలో పాల్గొన్న రిజింత్తల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మెటల్ కుంట మాజీ సర్పంచ్ తుకారాం గౌడ్, మాజీ ఎంపీటీసీ జగన్, కాంగ్రెస్ నాయకులు పి. మాణిక్ రెడ్డి, ఇ. పాండురంగ రెడ్డి, జి. రాజు రెడ్డి. గొల్ల మహిపాల్,సంగన్న, అశోక్, బాబు, పి. శ్రీకాంత్,. డేవిడ్, సాల్మన్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు...

## ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తాం



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 6 (సిరి న్యూస్) :**గురు నానక్ 556వ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని గురుద్వార ను జగ్గారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి గురుద్వారా కు వెళ్లే దారి లో కమాన్ నిర్మాణంతో పాటు సిఖ్ ల కోసం ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు పూర్తి సహాయ సహకారాలను అందజేస్తానని టిపిస సి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. గురు నానక్ 556 వ జయంతి సిక్కులతో కలసి ప్రత్యేక ప్రార్ధనలలో డోలక్ వాయిస్తూ భజన్ లో జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గురుద్వారా కు వెళ్ళే దారిలో రోడ్ పై కమాన్ ఏర్పాటు చేయాలని, సిఖ్ ల కోసం ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని సర్దార్ లు కోరగా వారు సుముఖత వ్యక్తం చేసారు. కమాన్ డిజైన్ రెడీ చేసుకోండి. నేను కట్టిస్తాను అని జగ్గారెడ్డి వారికి తెలియజేసారు. మీకు కావల్సిన పనుల వివరాలు అందిస్తే చేయడానికి సిద్దంగా జగ్గారెడ్డి ఉన్నానన్నారు.



- చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్ రెడ్డి
- మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి



# తన్నీరు సత్యనారాయణ రావు మరణం తీరని లోటు

**మెదక్ నవంబర్ 6 (సిరిన్యూస్):** మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు దశ దినకర్మ గురువారం నార్సింగిలోని ఓం కన్వెన్షన్‌లో నిర్వహించారు. ఈ దశ దినకర్మకు మాజీ డిప్యూటీ స్పీకర్ మెదక్ జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరై తన్నీరు సత్యనారాయణ రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా హరీశ్‌రావుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, గంగ నరేందర్, న్యాయవాది జీవన్ రావు, జుబేర్ అహ్మద్,స్వామి నాయక్,లడ్డు, తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ పట్టణంలోని బైపాస్ రోడ్డులో గల శివ నగర్ కలనిలో సప్రసాద శ్రీ సపరివార విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి సహిత ఆదిత్యాది నవగ్రహ పూర్వక నందీశ్వర,నాగ,గణపతి, అభయాంజనేయ,ధ్వజ స్థిర ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని పూజ అభిషేకలు నిర్వహించి అన్నప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, అనంతరం ఎమ్మెల్యే ని కాలనీవాసులు పెద్దలు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, నరసింహ రెడ్డి డిసిసి మాజీ చైర్మెన్, మోహన్ రెడ్డి, వెంకన్న సాగర్ , ఏసు రెడ్డి,మన్మధ కిషోర్,వెంకట్రావు, ఆలయ భూదాత గంగాధర్, శేఖర్ స్వామి, పాండు రంగారెడ్డి,జీవన్ రాథోడ్,అంజయ్య,శ్రీకాంత్ రెడ్డి, నరసింహ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# ఎస్ బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- రంగంపేట ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ప్రకాష్




**కొల్చారం నవంబర్ 6 (సిరి న్యూస్) :** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రవేశ పెట్టిన జనరల్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రంగంపేట ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ ప్రకాష్ పేర్కొన్నారు. రూ.1వేయి తో రూ.20 లక్షల ప్రమాద బీమా అందజేయడం జరుగుతుందన్నారు. వెయ్యి రూపాయల జనరల్ ఇన్సూరెన్స్ పథకంలో చేరిన మండలంలోని చిన్నగనాపూర్ గ్రామానికి చెందిన నాగం శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. అతని భార్య నాగం అనితకు మంగళవారం బ్యాంకు ఆధ్వర్యంలో రూ. 20 లక్షల చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఉప ఎన్నికల ప్రచార జోరు



**తూప్రాన్ నవంబర్ 6 సిరి న్యూస్) :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా రహమత్ నగర్ డివిజన్ లోని రాజీవ్ గాంధీ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను ఎమ్మెల్యే గా గెలిపించేందుకుమద్దతుగా, హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ గెలవాలన్న ఆశయంతో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి ప్రజలకు అందుబాటులోకి వచ్చిన పథకాలు విషయము తెలుపుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు పథకాలు కొత్త పింఛన్లు కొత్త రేషన్ కార్డులు గృహజ్యోతి ఉచిత బస్సు ఇందిరమ్మ ఇండ్లు పథకాలు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి పనులు చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయని తెలిపారు.. గజ్వేల్ నియోజకవర్గం నుండి వెళ్లినటువంటి నాయకులు తెలంగాణ యువజన ఉపా ధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డి సారిక శ్రీనివాస్ రెడ్డి నాయకులు తూప్రాన్ మున్సిపల్ టౌన్ ప్రెసిడెంట్ చిన్న నాగరాజుగౌడ్ జింక మల్లేష్ అనిల్ కృష్ణ విష్ణురాజు అజయ్ బాలకృష్ణనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరగవద్దు

- డ్రగ్స్ నిర్మూలన, పోక్సో లపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రతినిధి, సిరి న్యూస్) :** బాల్యవివాహాలు జరగవద్దనీ, డ్రగ్స్ నిర్మూలన, ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలించాలని, బాల కార్మికులు లేకుండా చూడాలని, బాలల హక్కులను రక్షించాలని సూచించారు. డ్రగ్స్ నిరోధకం, పోక్సో చట్టాలపై అవగాహన కల్పించి యువతి యువకులు సన్మార్గం వైపు వెళ్లే విధంగా ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య డిఆర్డిఓ శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు ఆర్డీవో రమాదేవి శ్రేణి ఆర్డీవో మహమ్మద్ అహ్మద్ , జిల్లా శ్రీ శిశు సంక్షేమ సంక్షేమ శాఖ హేమా భార్గవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.









## అగ్నిప్రమాదాల నివారణకు
# ముందస్తు చర్యలు అవసరం

- జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో
- అగ్ని ప్రమాదాల నివారణకు పాశ మైలారంలో మాక్ డ్రిల్
- హాజరైన పోలీసు ఉన్నతాధికారులు, వివిధ కంపెనీల బాధ్యులు

**పటాన్ చెరు, నవంబర్,6, (సిరి న్యూస్) :** అగ్ని ప్రమాదాల నివారణ కు ముందస్తు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం అని జిల్లా ఎస్ పీ పి పంకజ్ అన్నారు. మంగళవారం నాడు ఆయన ఆధ్వర్యంలో పరిశ్రమల్లో అగ్నిప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో రక్షణ చర్యల పై అవగాహన కోసం పటాన్ చెరు పాశమైలారం పారిశ్రామిక వాడ లోని అపియోరియా ఫార్మా యూనిట్-V ప్రైవేట్ లిమిటెడ్ లో "మాక్ డ్రిల్" నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఎన్డీఆరఎఫ్ (జాతీయ విపత్తు నిర్వహణ బృందం), శాఖల సమన్వయంతో మాక్ డ్రిల్ నిర్వహణ చేపట్టారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ, ఎన్డీఆర్ఎఫ్ శాఖల సమన్వయంతో అపియోరియా ఫార్మా కంపెనీలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవలసిన తక్షణ చర్యలు, సిబ్బంది సురక్షితంగా బయటపడే మార్గాలు, రక్షణ బృందాల సమన్వయం వంటి అంశాలపై జాతీయ విపత్తు నిర్వహణ బృందం ద్వారా ప్రాక్టికల్ డెమోన్స్ట్రేషన్ నిర్వహించడం జరిగిందన్నారు. పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాల నివారణకు ప్రతి ఉద్యోగి సేఫ్టీ నియమాలను పాటించడం అత్యంత కీలకం అని అన్నారు. వివిధ శాఖల సమన్వయం తో ఈ మాక్ డ్రిల్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఎన్డీఆరఎఫ్, ఫైర్ అధికారులు, పటాన్ చెరు డిఎస్పీ ప్రభాకర్, ఎ.ఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్ లు విజయ్ కృష్ణ, లాలునాయక్, పరిశ్రమల శాఖ అధికారులు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బలవంతపు భూ సేకరణ నిలిపి వేయాలి

- సీపీఎం డిమాండ్



**పటాన్ చెరు, నవంబర్ 6 (సిరి న్యూస్) :** పటాన్ చెరు మండల పరిధి లోని చిన్న కంజర్ల గ్రామంలో పరిశ్రమల ఏర్పాటు కోసం రైతుల వద్ద బలవంతపు భూసేకరణను నిలిపివేయాలని సిపిఎం పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి జిల్లా అధికార యంత్రంగాన్ని డిమాండ్ చేశారు. నేడు పరిశ్రమల ఏర్పాటు కోసం చిన్న కంజర్ల గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణలో సిపిఎం కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామం లోని సర్వేనెంబర్ 113 లో 160 మంది రైతులు 187 ఎకరాల 20 గుంటల భూమిలో గత 45 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం జిల్లా అధికార యంత్రం గ్రామ రైతులకు ఎలాంటి సమాచారం లేకుండానే గత రెండు నెలల క్రితం గెజిట్ విడుదల చేసి, నేడు గ్రామంలో హడావిడిగా ప్రజాభిప్రాయ సేకరణను చేసిందన్నారు. ఈరోజు ప్రజాభిప్రాయ సేకరణలో పటాన్ చెరు తహసిల్దార్, సంగారెడ్డి ఆర్డీవో ప్రజాభిప్రాయ సేకరణ లో పాల్గొన్నారు. కానీ గ్రామ రైతుల అందరి అభిప్రాయం తీసుకోకుండానే మధ్యలోనే ప్రజాభిప్రాయ సేకరణ ముగిసినట్లుగా వెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నించారు. 113 సర్వే నెంబర్లు పట్టాదారు పాస్ బుక్ లో ఉండి, పొజిషన్ లో ఉన్నారని, కొంత మంది రైతులకు పొజిషన్లో ఉన్నా, వారికి పట్టాదారు పాసు పుస్తకాలు లేని వారు కూడా ఉన్నారని అన్నారు. 113 సర్వే నెంబర్లు లో గ్రామ రైతులు వరి పంట వేస్తున్నారని, మా భూములు తీసుకుంటే గ్రామ రైతులు తమ విలువైన భూములను, తమ జీవన ఆధారాన్ని కోల్పోయే ప్రమాదం ఉన్నదని అన్నారు. గ్రామంలో బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని వెంటనే నిలిపివేయాలని అన్నారు. పేదలకు ఇచ్చిన భూములను తిరిగి తీసుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల అసైన్డ్ భూములను తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని అన్నారు. ఎంతోమంది పేదలు ఆ భూములనే నమ్ముకొని గ్రామంలో బ్రతుకుతున్నారని అన్నారు. అందు కోసం చిన్న కంజర్ల గ్రామంలో బలవంతపు భూసేకరణ కార్యక్రమాన్ని వెంటనే నిలిపి వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల స్కాలర్షిప్‌లు విడుదల చేయాలి




**నారాయణఖేడ్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో నున్న విద్యార్థుల స్కాలర్షిప్‌లను తక్షణం విడుదల చేయాలంటూ నారాయణఖేడ్ పట్టణంలో గురువారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. తహసీల్దార్ మైదానం నుండి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం సబ్ కలెక్టర్ ఉమా హారతి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ.8500 కోట్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. ప్రజాపాలన అంటూనే విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడటం సరికాదు అని విమర్శించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు అయినా విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎమ్మెల్యేలు, మంత్రులను ఎక్కడికి అక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు అశోక్, సతీష్, ఇసాక్, అభిషేక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# సెమీకండక్టర్ హబ్‌గా భారతదేశం

- గీతం కార్యశాల ప్రారంభోత్సవంలో ఐఐటీ భువనేశ్వర్ ప్రొఫెసర్ ఆశాభావం

**పటాన్ చెరు, నవంబర్ 6 (సిరి న్యూస్) :** భారతదేశం ప్రపంచ సెమీకండక్టర్ హబ్‌గా మారే దిశగా క్రమంగా పురోగమిస్తోందని ఐఐటీ భువనేశ్వర్ లోని ఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.విజయ శంకర్ ఆశాభావం వ్యక్తపరిచారు. గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'కృత్రిమ మేధస్సు/మెషీన్ లెర్నింగ్-5జీ నుంచి 6జీకి నడిచే కమ్యూనికేషన్, అనుసంధానించిన ఇంటెలిజెన్స్' అనే అంశంపై నిర్వహిస్తున్న రెండు రోజుల కార్య శాలను గురువారం ఆయన జ్యోతి ప్రజ్వలనతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొఫెసర్ విజయ శంకర్ మాట్లాడుతూ... 28 మంది 22 నానోమీటర్ల వంటి అధునాతన నోడ్ లలో కొత్త సౌకర్యాలు వస్తున్నందున, భారతదేశ సెమీకండక్టర్ తయారీ పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. '2028 నాటికి మన మొబైల్ ఫోన్లు, ల్యాప్ టాప్ లకు శక్తి నిచ్చే స్వదేశీ తయారీ చిప్ లు, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్లను కలిగి ఉంటామని ఆశిస్తు న్నట్లు చెప్పారు. టాటా ఎలక్ట్రానిక్స్ వంటి పరిశ్రమ బలమైన భాగస్వామ్యంతో, భారతదేశం ప్రపంచ సరఫరా గొలుసు (సప్లయ్ చైన్)లో కీలక పాత్ర పోషించనుందన్నారు. సెమీ కండక్టర్ పర్యావరణ వ్యవస్థ కృత్రిమ మేధస్సు, సమాచార, వైద్య, ఉపగ్రహ, రక్షణ రంగాలలో ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుందని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. బలమైన తయారీ సౌకర్యాలు నెలకొల్పాక, భారతదేశం వికసిత్ ఆత్మ నిర్భర్ భారత్ (అభివృద్ధి చెందిన, స్వావలంబన దేశం)గా మారే దిశగా ముందుకు సాగుతోందన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఇన్‌ఛార్జ్ డైరెక్టర్, ఈఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కె. మంజు నాథాచారి గీతం లోని కమ్యూనికేషన్ టెక్నాలజీ, పరిశోధన మౌలిక సదుపాయాలను వివరించారు. అధునాతన ప్రయోగశాలలు, లైసెన్సు పొంది సాంకేతికతను గీతం వినియోగిస్తోందని ఆయన వివరించారు. ఆయా సదుపాయాలను వివిధ వర్సిటీల నుంచి వచ్చిన విద్యావేత్త లంతా సందర్శించి, తగు సూచనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి, 5జీ, 6జీ లలో తాజా పరిణామాలను సమగ్రంగా పరిశీలించమని సదస్యులను ప్రోత్సహించారు. ఏఐ/ఎంఎల్ తదుపరి తరం కమ్యూనికేషన్ వ్యవస్థలను ఎలా మారుస్తుందో అర్థం చేసుకోవడానికి విద్యావేత్తలు, పరిశ్రమలను ఒక చోట చేర్చడమే ఈ కార్యశాల లక్ష్యమని కన్వీనర్ డాక్టర్ సీహెచ్.ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ రెండు రోజుల వర్క్ షాపులో ఐఐటీలు, ఇస్రో, డీఆర్ డీవో, ఇతర సంస్థల నుంచి ప్రముఖ వక్తలు నైపుణ్యోపన్యాలు చేయనున్నారు. డాక్టర్ ఇ.అరుణ్ జ్యోతి వందన సమర్పణ తో ప్రారంభోత్సవ కార్యక్రమం ముగిసింది.





## మాజీమంత్రి హరీష్ రావు తండ్రి దశదినకర్మకు హాజరైన ఆదర్శ్ రెడ్డి

హైదరాబాద్ నర్సింగ్లోని ఓం కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు తండ్రి కీర్తిశేషులు తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకుల తో కలిసి హాజరైన పటాన్‌చెరు బిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్ ఆదర్శ్ రెడ్డి. ఈ సందర్భంగ సత్యనారాయణ చిత్రపటానికి పుష్పగుచ్చాలతో నివాళులు అర్పిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు, తండ్రిని కోల్పోయిన హరీశ్‌రావు మరియు కుటుంబ సభ్యులకు కలిసి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## మాజీమంత్రి హరీష్ రావు తండ్రి దశదినకర్మ కార్యక్రమంలో ఖేడ్ మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులుయం భూపాల్ రెడ్డి వారితోపాటు నారాయణఖేడ్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

## జాతీయ సాహస శిబిరానికి తారా డిగ్రీ కళాశాల విద్యార్థిని



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబరు 6 (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి లో జరిగే జాతీయ సాహస శిక్షణా శిబిరానికి తమ కళాశాలకు చెందిన శేరి శ్రీవిద్య ఎంపిక కావడం జరిగిందని తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సాహస శిక్షణ శిబిరానికి తారా కళాశాలకు చెందిన శేరి శ్రీవిద్య ఎంపిక కావడం జరిగింది. ఈ శిక్షణ శిబిరం హిమాచల్ ప్రదేశ్ లోని మనాలి లో నవంబర్ 9 వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగుతుందని, ఈ శిక్షణా శిబిరానికి తమ కళాశాలకు చెందిన విద్యార్థినిని ఎంపిక చేసినందుకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ చైర్మన్, వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ కుమార్ సార్ కి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ విద్యాసాగర్ సార్ కి కళాశాల, అధ్యాపక బృందము తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేసినారు. ఈ సాహస శిబిరానికి తెలంగాణ నుండి మొత్తం 20 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని అందులో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఐదు మంది అమ్మాయిలు, ఐదు మంది అబ్బాయిలు పాల్గొంటారని, అందులో తమ కళాశాలకు చెందిన విద్యార్థిని ఉండడం కళాశాలకే గర్వకారణమని తారా కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందము జాతీయ సాహస శిబిరానికి ఎంపికైన శ్రీవిద్యను అభినందించడం జరిగింది. ఈ జాతీయ సాహస శిక్షణా శిబిరంలో ట్రెక్కింగ్, రాక్ క్లైమ్బింగ్, రివర్ క్రాసింగ్, రాప్లింగ్ వంటి అనేక అంశాలలో ఎంపికైన అభ్యర్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ శిక్షణా శిబిరానికి తమ విద్యార్థిని ఎంపిక చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు, ఎన్ఎస్ఎస్ రీజినల్ డైరెక్టర్ రామకృష్ణ కి కళాశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్ణ, ఇతర అధ్యాపక బృందము పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి





**నారాయణఖేడ్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని నగల్ గిద్ద మండల పరిధి పుసల్పాడ్ గేట్ వద్ద ఉన్న విజయ కాటన్ మిల్ లో గురువారం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అంతరం ఎమ్మెల్యే సి సి ఐ అధికారులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షపాతం ఎక్కువగ ఉండడంతో పత్తి రైతులు తీవ్ర నష్టాలపాలు కావడం జరిగింది. కావున పత్తిలో తేమ శాతం కొంచెం ఎక్కువ తక్కువ ఉన్న రైతులకు నష్టం జరగకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా పత్తి కొనుగోలు కేంద్రాల యాజమాన్యం సీసీఐ అధికారులు చూసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. సిసిఐ అధికారులు విజయ కాటన్ మిల్ యాజమాన్య బృందం, పండరి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ షాపులను తనిఖీ చేసిన డ్రగ్ ఇన్ స్పెక్టర్



**నార్సింగి, నవంబర్ 6 (సిరి న్యూస్) :** మండలం లో పలు మెడికల్ షాప్ లను గురువారం డ్రగ్ ఇన్స్పెక్టర్ చంద్ర కళ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, ఔషధాల నిలువ పలు విషయాల పై తనిఖీ చేశారు. అనంతరం చంద్ర కళ మాట్లాడుతూ మండల కేంద్రం లోని 8 మెడికల్ దుకాణాలలో సమయాభావం వలన 4 దుకాణాలను తనిఖీ చేశామని, మిగతా దుకాణాలలో కూడా త్వరలోనే తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. తనిఖీ చేసిన వాటిలో ఒక దుకాణంలో ఫార్మాసిస్ట్ లేకుండానే అమ్మకం చేస్తున్న విషయం నిర్ధారణ అయ్యిందని, మరో దుకాణంలో మందులు కొన్నట్టుగా రసీదు ఉన్నా స్టాక్ లేదని, సప్లయర్ వద్ద నుంచి రాలేదని నిర్వాహకుడు తెలిపినా దాని పై తగిన విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఒక దుకాణంలో ఫార్మాసిస్ట్ లేకుండానే దుకాణం తెరిచి ఉంచారని చెప్పారు. మొత్తం మీద దుకాణాలలో రికార్డులు సరి పోయాయని, ఎక్స్పైర్ అయిన ఔషధాలు, నిషేధిత మందులు లభించలేదని అన్నారు. మెడికల్ షాప్ నిర్వహకులు తప్పనిసరిగా ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు పాటించాలని, షెడ్యూల్ హెచ్ మందులు, యాంటీ బయోటిక్ వంటి మందులు డాక్టర్ చీటి లేకుండా ఇవ్వకూడదని, ఉల్లంఘించిన వారి పై సంభందిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం తో పాటు దుకాణాన్ని సీజ్ చేయడం జరుగుతుందని డ్రగ్ ఇన్స్పెక్టర్ చంద్ర కళ హెచ్చరించారు.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి గురువారం బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లోని ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు, గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఇంటింటికీ తిరిగి ఓటర్లకు తెలియజేస్తూ... మాగంటి సునీతను బలపరుస్తూ, కారుగుర్తుకు ఓటు వేయాలని చెప్పారు కొల్చారం మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్ సర్పంచ్ మాజీ అధ్యక్షులు కొమ్ముల యాదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..
**కొల్చారం, (సేరి న్యూస్):**

## 7న వందేమాతర గేయం సామూహిక గీతాలాపన

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్




**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్) :** వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉదయం 10 గంటలకు జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బంకిం చంద్ర చటర్జీ వందేమాతర గేయ రచన చేసి 150 సంవత్సరాలు పూర్తయిందని, ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని ప్రభుత్వ/స్థానిక సంస్థల/ఎయిడెడ్/ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమ సంబంధిత ఫోటోలు, వివరాలతో అదే రోజు సాయంత్రం ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పాఠశాలలో కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి





**గజ్వెల్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం రోజున జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంట గదిలో వెజిటేబుల్ బిర్యానీ, ఆలుగడ్డ, దోస కాయ, టమాటా కూర చేసినట్లుగా వంట సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. పాఠశాలలో పిల్లల హాజరుకు తగినట్లు బియ్యం, వంట సరుకులు అందించాలని వంట ప్రక్రియను తనిఖి చెయ్యాలని,విద్యార్థులకు భోజనం చదువు విషయంలో ఎలాంటి లోటు పాట్లు కలగకుండా చూసుకోవాలని ఇంచార్జి ఎచ్ ఎం ప్రసన్న మణి ని ఆదేశించారు అనంతరం విద్యార్థులతో భోజన ప్రక్రియను పరిశీలించారు.తరువాత ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని బాలింతలకు, చిన్న పిల్లలకు అందించాల్సిన భోజనం, స్నాక్స్, బాలమృతం ఇతరత్ర అన్ని వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు..

## అట్టహాసంగా ప్రారంభమైన జోనల్ మీట్





**మెదక్ ప్రతినిధి:సిరి న్యూస్):<**
మెదక్ లో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో రాజన్న సిరిసిల్ల జోన్ లో నీ బాలికల అండర్ 14,17,19 విభాగం సంబంధించిన గేమ్స్ గురువారం అట్టహాసంగా ప్రారం భం అయ్యాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లా డుతూ మన దేశంలో మహిళలు పురుషు ల కంటే కూడా స్పోర్ట్స్ లో ముందు ఉన్నారు అని అదేవిధంగా క్రికెట్ ప్రపంచ వరల్డ్ కప్ కూడా మహిళలు గెలవడం దేశానికి చాలా గర్వకారణం అని,విద్యార్థినులు మంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలని పేర్కొన్నారు, మెదక్ టౌన్ సిఐ మహేష్ మాట్లాడుతూ స్పోర్ట్స్ కోట నుంచి కూడా మంచి ఉద్యోగాలు సాధించవచ్చని,గెలుపు,ఓటములు సహజమని,గెలుపు ఓటములు జీవితంలో కష్ట సుఖాల లాగా అనువహించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో జోనల్ ఆఫీసర్ ప్రత్యూష గారు, మెదక్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, ప్రిన్సిపాల్ లు రఘునందన్ , శ్రీనివాస్, సత్యవతి, సంధ్యారాణి, అనురాధ, శిరీష, ఫిజికల్ డైరెక్టర్లు, వ్యాయమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపోచమ్మ సాగర్ కాలువను పరిశీలించిన గజ్వేల్ ఏసీపీ నర్సింలు



**గజ్వేల్ నవంబర్ 6 (సిరి న్యూస్) :** కొండపోచమ్మ సాగర్ గేట్లు మూసుకోకపోవడం వల్ల రిజర్వాయర్ నుంచి కొత్తపేట మీదుగా లింగారెడ్డిపల్లి జగదేవపూర్ కు వచ్చే ప్రధాన కాలువలో భారీగా నీరు ప్రవహిస్తుండటంతో కాలువకు గండి పడి కాలువలోని నీరంతా పొలాల్లోకి భారీ వరద గా చేరుతున్నాయి పత్తి,వరి సాగు పంటలోకి వరద నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.విషయం తెలియగానే కాల్వ వద్దకు గజ్వేల్ ఏసిపి నర్సింలు చేరుకొని అధికారులతో కలిసి సమీక్షించారు, ఈ సమీక్షలో సి ఐ మహేందర్ రెడ్డి, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి, చంద్రమోహన్,మండల వ్యవసాయ అధికారి వసంతరావు, లింగారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చంద్రం, ఏఓ ఖలీల్, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.